## అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలనపై ర్యాలీ

3






# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం । 26 । జూన్ । 2025 పేజీలు 5


# అధిక యూరియాతో అనర్థం



5

## నేల,నీరుకు ముప్పు... -పంటల దిగుబడిపై ప్రభావం

## -సేంద్రియ సాగు మేలంటున్న అధికారులు

నాగిరెడ్డిపేట్ ,జూన్25(ప్రజాజ్యోతి): రసాయన ఎరువులు అధికంగా వాడితే నేల,నీరుకు ముప్పు అని అంతేకాకుండా దిగుబడి తగ్గి పెట్టుబడులు పెరుగుతాయని వ్యవసాయ శాఖాధికారులు సూచిస్తున్నారు. సాధారణంగా నేల స్వభావం, భూస్వారాన్ని బట్టి ఎరువులు వాడాలి. కానీ రైతులు ఒకే రకమైన ఎరువులు వినియోగిస్తున్నారు.వరి పంటకు సాధారణంగా ఎకరాకు రెండు బస్తాలు వాడాలి కానీ రైతులు ఏకంగా 7 నుంచి 8 బస్తాలు వాడుతున్నారు.దీని వల్ల అంతగా ప్రయోజనం ఉండదు. పోషకాలున్న కాంప్లెక్స్ ఎరువులు రెండు బస్తాలు వాడితే సరిపోతుందన్నారు...



## మెరుగైన చికిత్స అందించాలి

### వృద్ధురాలిని పరామర్శించిన కలెక్టర్

**ఆర్మూర్, జూన్ 25 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పెర్కిట్ ప్రాంతానికి చెందిన బుజ్జమ్మ అనే వృద్ధురాలిని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, బుధవారం పరామర్శించారు.ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న బుజ్జమ్మను అంబులెన్స్ సిబ్బంది గమనించి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చేర్పించగా,ఆమెను ఆసుపత్రి వర్గాలు సరిగా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని పలువురు ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు.దీంతో తక్షణమే స్పందించిన కలెక్టర్, వృద్ధురాలు బుజ్జమ్మకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జీజీహెచ్ ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. అయితే తమ స్వస్థలమైన పెర్కిట్ కు చేరువలో ఉన్న ఆర్మూర్ లో చికిత్స చేయించుకుంటానని బుజ్జమ్మ దూరపు బంధువులు చెప్పడంతో ఆమెను ఆర్మూర్ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు.ఈ మేరకు కలెక్టర్ బుధవారం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి బుజ్జమ్మను పరామర్శించారు.ఆమె కాలికి గాయం తీవ్రంగా ఉందని, మరింత మెరుగైన వైద్య సేవలు అవసరమని డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో బుజ్జమ్మను తిరిగి జీజీహెచ్ కు షిఫ్ట్ చేయాలని, పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన చికిత్స అందించాలని,అవసరమైతే హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు బుజ్జమ్మను వెంటనే నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు.



## పాఠశాలలో పుస్తకాల బహూకరణ

**ఏర్గట్ల జూన్ 25: (ప్రజాజ్యోతి):** మండలంలోని తడపాకల్ ప్రభుత్వ పాఠశాల (ఎంపీపీఎస్) పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు కవిత కుమారుడు ఫణీంద్ర పుట్టినరోజు సందర్భంగా, పాఠశాలలో ఒక ప్రత్యేక పుస్తకాల వితరణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు ,ఇంగ్లీష్ కి సంబంధిన 4000 /- రూపాయల విలువ గల చూచి వ్రాత పుస్తకాలను సొంత ఖర్చుతో తెప్పించి విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంలో ప్రధానోపాధ్యాయులు కవిత మాట్లాడుతూ....

విద్యార్థుల్లో చదువుపట్ల ఆసక్తిని పెంపొందించేందుకు,

చదువు జీవితాన్ని మలుపుతిప్పే శక్తిగా పనిచేస్తుందని పిల్లల భవిష్యత్తు మెరుగుపడాలంటే చదువుపట్ల ప్రేమ పెరిగాలి అని అందుకు మా కుమారుని పుట్టిన రోజు గుర్తుగా పిల్లలకు ఉపయోగపడేలా స్మరణీయంగా ఉండేందుకు ఈ కార్యక్రమం నిర్వహించాం అని అన్నారు. (పి ఆర్ టి యు) ఏర్గట్ల మండల అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్ ఈ కార్యక్రమానికి హాజరై ఇతర పాఠశాలలకు,అలాగే గ్రామ ప్రజలకు, గ్రామం లో స్థిరపడిన యువకులకు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా చదువుకున్న బడికి సేవ చేసే దృక్పథం ఉన్న వారందరికీ స్ఫూర్తిదాయకమయ్యేలా ఉందని నిత్యజీవితంలో ఇలా పాఠశాల అభివృద్ధికి తోడ్పడేటువంటి మంచి పనులలో అందరూ ముందుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజయ్, శ్రావణి, సుధాకర్, చక్రపాణి, రవి పాల్గొన్నారు.



## క్రీడా దుస్తుల పంపిణీ

**ఏర్గట్ల జూన్ 25: (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో ఏర్గట్ల క్రికెట్ క్లబ్ క్రీడాకారులకు 10,000/- రూపాయలు విలువ గల టీ షర్టులను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్ అందచేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తాళ్ల రాంపూర్ లో క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్న సందర్భంగా ఏర్గట్ల క్రికెట్ టీమ్ ఫైనల్ కు వెళ్ళింది. క్రీడాకారులకు నూతన ఉత్సాహం కొరకు టీ షర్టులు పంపిణీ చేయడం జరిగిందని ఏర్గట్ల గ్రామానికి పేరు తెచ్చే ప్రతి యూత్ ను క్రీడాకారులను ప్రోత్సహించాలని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని శివకుమార్ అన్నారు. ఏర్గట్ల మండల కేంద్రంలో ఆటలు ఆడటానికి ఒక్క ఆట స్థలము కూడా లేదని దీనికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదన చేసి పంపి స్థలం కొనడానికి నిధులు మంజూరు చెయ్యటానికి కృషి చేద్దామని అన్నారు. టీ షర్టులు అందచేసిన శివకుమార్ కు కృతజ్ఞతలు క్రికెట్ క్లబ్ క్రీడాకారులు తెలిపారు. ఈ కార్యక్రమములో దండేవోయిన సాయి కృష్ణ, ఏనుగంటి ప్రవీణ్, సున్నపు రవి,జక్కుల సంతోష్, దండేవోయిన సాయికుమార్, దొబ్బల రాజన్న, చిలక సాయి పవన్, గుండాల ముఖేష్, ఎస్ కె సద్దాం, మదన్, నాగరాజు, నీత్, సాయి ప్రసాద్,సాగర్, అనిల్ మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## నోట్ పుస్తకాల అందజేత

**బోధన్ జూన్ 25. (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బుధవారం నోట్ పుస్తకాలను అందజేశారు. వైద్యుడు శబరినాథ్, వైద్యురాలు విజయలక్ష్మి లు సుమారు ఎనిమిది వేల రూపాయలతో ప్రింటెడ్ కాపీ రైటింగ్, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ ను విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాలేష్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

**బోధన్ జూన్ 25. (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ధూపల్లి గేట్ వద్ద గల బోధన్ నిజామాబాద్ ప్రధాన రహదారిపై బుధవారం సాయంత్రం కారు, బైక్ ఢీకొని ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాల పాలయ్యారు.బోధన్ నుండి నిజామాబాద్ వైపు వెళుతున్న కారు నిజామాబాద్ నుండి ధూపల్లి వైపు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని మూల మలుపు వద్ద ఢీకొట్టింది. దాంతో ద్విచక్ర వాహనం పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 అంబులెన్సులో నిజామాబాద్ లోని ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డవారిలో ఒకరు రెంజల్ మండలం నీల గ్రామానికి చెందినవారు. మరొకరు మహారాష్ట్రలోని ధర్మాబాద్ కు చెందిన వారు.విషయం తెలుసుకున్న ఎడపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కారును పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## గుమ్మిర్యాల్‌లో చైన్ స్నాచింగ్ కలకలం

**ఏర్గట్ల జూన్ 25 (ప్రజాజ్యోతి)** మండలంలోని గుమ్మిర్యాల గ్రామంలో పట్టపగలు చైన్స్ స్నాచింగ్ కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన నేరెళ్ల సాయవ్వ ( 60) వృద్ధురాలు మధ్యాహ్నం 2:30ప్రాంతంలో తన ఇంటి ఆరు బయట సేద తీరుతుండగా బైక్ పై వచ్చిన ఇద్దరు దుండగులు ఒకరు బైక్ పై ముందుకెళ్లగా వెనకాల కూర్చున్న వ్యక్తి కొద్ది దూరం నుంచి నడుచుకుంటూ వచ్చి నేరెళ్ల సాయవ్వ మెడలో నుంచి రెండున్నర తులాల బంగారు గొలుసు అపహరించుకుని బైక్ పై పరారయ్యారు. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో వృద్దురాలు అరుస్తుండగా యువకుడు దుండగులను కొద్ది దూరం వెంబడించిన ఫలితం లేకపోయింది. పోలీసులకు సమాచారం తెలపడంతో ఏర్గట్ల ఏఎస్ఐ లక్ష్మణ్ నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మీడియా పై దౌర్జన్యం

**పోలీసుల ఓవరాక్షన్...**
**జిల్లా ఆసుపత్రిలో ఆంక్షలు...**
**చోద్యం చూస్తున్న సూపరింటెండెంట్...**

నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 25 : నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రి(జిజిహెచ్) లో అమానవీయ ఘటనపై కవరేజికి వెళ్లిన మీడియాపై అక్కడి పోలీసులు ఓవరాక్షన్ చేశారు. బాధితుల ఇంటర్వ్యూ చేస్తుండగా విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా కెమెరా లాక్కునే ప్రయత్నం చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ మౌనం వహించడం విశేషం.

ఆర్మూర్ మండలం పెర్కిట్ కు చెందిన బుజ్జమ్మ అనే వృద్ధురాలు కాలినొప్పితో ఆసుపత్రి కి వచ్చారు. వైద్యం కోసం వచ్చిన ఆమెకు చికిత్స చేయకుండా బయట షెడ్డులోకి తరలించారు. ఈ విషయం తెలియడంతో ప్రజా సంఘాలు, మీడియా దృష్టికి రావడంతో హుటా హుటిన ఆస్పత్రిలోకి వెళ్లారు. అక్కడ పరిస్థితి చూసిన మీడియా ప్రతినిధులు వీడియో రికార్డు చేసారు. ఇది గమనించిన భద్రత పోలీసులు అక్కడికి హడావిడిగా వచ్చి మీడియా ప్రతినిధులను అడ్డుకున్నారు. అరుబయట షెడ్డులో ఉన్న వృద్దురాలు వీడియో తీయకుండా అడ్డుకోవడమే కాకుండా చేయి చేసుకునే అంత పని చేసారు. మీరు అనుమతి తీసుకున్నారా.? ఎవరు అనుమతి ఇచ్చారు.? మీరు ఎలాంటి వీడియో తియ్యరాదు అంటు అడ్డుకున్నారు. అయితే అప్పటికే మీడియా ద్వారా అసలు విషయం బయటకు పొక్కడంతో ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి స్పందించారు. స్వయంగా ఆసుపత్రికి వెళ్లి విచారణ జరిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆంక్షలు ఎందుకు.?**

నిత్యం వైద్య సేవల కోసం వెళ్లే రోగుల మధ్యన భద్రత పేరుతో జిజిహెచ్ లో పోలీసుల హంగామాకు అంతు లేకుండా పోతుంది. ఏ చిన్న సమస్య వచ్చిన పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది తీరు విస్మయానికి గురి చేస్తుంది. చివరకు ఏ కావరేజికి వెళ్లిన మీడియా పై చిందులు తొక్కడం, కెమెరా లాక్కునే ప్రయత్నాలు చేయడం గమనార్హం. అయితే ఇదంతా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలతోనే జరుగుతుందనే చెపుతున్నారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన సూపరింటెండెంట్.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ

### ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ గాఎస్ కె ఖాసీం ఖాద్రి

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 25. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా జనరల్ సెక్రెటరీగా బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామంకు చెంది ఎస్ కె ఖాసీం ఖాద్రి ఉమ్మడి జిల్లా బాధ్యతలు నియామక పత్రం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడైన డాక్టర్ చంటి ముదిరాజ్ ఎస్ కె ఖాసీం ఖాద్రి చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.కె ఖాసీం ఖాద్రి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఆర్టీఐ బాధ్యతలు అప్పగించినందుకు చంటి ముదిరాజ్ కి కృతజ్ఞతలు తెలిపారు.




## పాత వీక్లీ మార్కెట్ భవనం పరిశీలన



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 25.** బాన్సువాడ టౌన్ పాత వీక్లీ మార్కెట్ భవనాన్ని పరిశీలించి అవసరాలకు నిమిత్తం దీని ఉపయోగించుకోవాలి నిడ్రైనేజీలో చెత్త చెదారం వేయకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ సూచించరు. పట్టణంలోని వార్డులో విస్తృతంగా పర్యటించి డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. వర్షాకాలం వచ్చిందంటే డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి నీరు నిలిచిపోయి దోమలు, ఈగలు వృద్ధి చెందుతాయని, ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా డ్రైనేజీల్లో చెత్తాచెదారం వేయకుండా ముఖ్యంగా ప్లాస్టిక్ ,మున్సిపల్ చెత్త వాహనంలో వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాలేఖ్, ఎజాజ్, షాహాబ్ ,బాబా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు బీజేపీ రాష్ట్ర నాయకుల పరామర్శ

**నాగిరెడ్డి పేట్,జూన్25(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డి పేట్ మండలంలోని పలు బాధిత కుటుంబాలను బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకులు పైడి ఏల్లారెడ్డి పరామర్సించారు. ఈ సందర్బంగా లింగంపల్లి గ్రామా బూత్ అధ్యక్షుడు అంజయ్య తల్లి ఇటీవలే మరణించడంతో ఇంటికి వెల్లి పరామర్శించి మనోధైర్యం నింపారు.అనంతరం మండల కేంద్రంలోని ఓవెంకటేశ్వరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చినూర్ గ్రామ మాజీ ఎంపిటిసి బోయిని బాలయ్య పరామర్శించి తన ఆరోగ్యము పరిస్థితిపై ఆరా తీశారు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని,స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు హన్మాండ్లు,మండల అధ్యక్షుడు శ్రీనివాస్,ఉపాధ్యక్షులు ఈశ్వర్ గౌడ్,రాజు,మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్,నాయకులు దేవి సింగ్,కృష్ణ,సంతోష్ గౌడ్,విష్ణ,గణేష్,సిద్ది రాములు,రాజు, లింగం, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



## దగ్గు అధికంగా వస్తే పరీక్షలు తప్పనిసరి

### వైద్యాధికారి డాక్టర్ సురేష్

**రామారెడ్డి జూన్ 25 (ప్రజా జ్యోతి):** టీబీ ముక్త్ భారత్ లో భాగంగా రామారెడ్డి ప్రభుత్వ దావకానలో గ్రామ ప్రజలకు ఉచిత టిబి పరీక్షలు, తేమడ పరీక్షలు , ఛాతీ ఎక్స్ రే లు, మరియు రక్త పరీక్షలు చేయడం జరిగింది.అనంతరం అవసరం ఉన్నవారికి మందులు ఇవ్వడం జరిగింది. డా సురేష్ మాట్లాడుతూ...! దగ్గు ఎక్కువ రోజులు ఉన్నట్లయితే వెంబడే ప్రభుత్వ దావకానకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని అలా చేయడం వలన టీవీని తొందరగా గుర్తించి ఆరోగ్యమును కాపాడుకోగలం అలాగే టిబి నీ కూడా నివారించబడుతాం అని చూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఆశలు, ప్రజలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు

# ప్రతిఒక్కరూ కృషి చేయాలి

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 25.** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై సబ్ కలెక్టర్,అధికారులు పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరం విద్యార్థులతో పాటు ప్రధాన రోడ్డు గుండా ర్యాలీ నిర్వహించారు.మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు పని చెయ్యాలని చెప్పారు.మాదక ద్రవ్యాల పై ఎవరైనా సమాచారం ఇస్తే వెంటనే ప్రతి అధికారి స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై సబ్ కలెక్టర్,అధికారులు పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరం విద్యార్థులతో పాటు ప్రధాన రోడ్డు గుండా ర్యాలీ నిర్వహించారు.మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు పని చెయ్యాలని చెప్పారు.మాదక ద్రవ్యాల పై ఎవరైనా సమాచారం ఇస్తే వెంటనే ప్రతి అధికారి స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు.





## బిజెపి పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 25.** కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో పట్టణ బీజేపీ నాయకుల సమావేశం ఏర్పాటుచేసి పట్టణ బిజెపి కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో ఎన్నుకున్నట్లు పట్టణ అధ్యక్షుడు మోటూరు శ్రీకాంత్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి పట్టణ బీజేపీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది పట్టణ ఉపాధ్యక్షులుగా చిన్నోళ్ల రజిని కాంత్, చిన్నోజి శ్రీనివాస్, గుణేందర్, గంగాధర్, ప్రవీణ్, విజయ్ పాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లుగా రఘు, రాజ గోపాల్, కార్యదర్శులుగా భుమేష్ యాదవ్, ముల్కా శ్రీనివాస్, రంజిత్, గురుమూర్తి, రాజు, గోవర్ధన్, కోశాధికారిగా మల్లేష్, ఓబిసి మోర్చా అధ్యక్షులుగా ఉప్పు లక్ష్మీపతి, ఎస్సీ మోర్చ అధ్యక్షుడు గా రాజేందర్, గిరిజన మోర్చ అధ్యక్షుడు గా వినోద్, బీజేవైఎం అధ్యక్షులుగా బాలే భరత్, మహిళా మోర్చా అధ్యక్షులుగా బాలమని, కిషన్ మోర్చా అధ్యక్షులుగా రాజు, మైనారిటీ మోర్చా అధ్యక్షులుగా లతీఫ్ లను నియమిస్తున్నట్టు తెలిపారు. నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని, బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ, పట్టణంలో పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన పై ర్యాలీ

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 25. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవణా నేడు భారీ ర్యాలీగా జరుపుకోవడం జరుగుతుందనీ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం కలెక్టరేట్ లో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. నేడు ఉదయం 9:30 గంటలకు జిల్లా కేంద్రంలోని సి.ఎస్.ఐ చర్చ్ నుండి కళాభారతి వరకు ర్యాలీ గా వెల్లి అక్కడ కార్యక్రమ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువత పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల ,ఎక్సైజ్ సూపరిండెంట్ హనుమంతరావు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే షిండే

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి జూన్ 25 జుక్కల్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ పల్లెవార్ పెంటయ్య సోమవారం రోజున గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని ఇచ్చారు.. బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ భర్త నీళ్ల పటేల్, బొల్లివార్ గంగాధర్, వాసరే రమేష్, మాజీ ఎంపిటిసి విట్టల్ పటేల్, కిరణ్ తదితరులు ఉన్నారు.





## అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 25: కామారెడ్డి అయ్యప్ప దేవాలయంలో బీదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు కార్యక్రమానికి అన్నదాతలుకీర్తిశేషులు చిల ప్రభాకర్ జ్ఞాపకార్థం ముత్యంపేట కల్పన విజయ్ గౌడ్ గారు పెళ్లిరోజు సందర్భంగా శివం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారికి వారి కుటుంబానికి స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నస్కంటి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ కూర శ్రీనివాస్ పంపర లక్ష్మణ్ నక్క శ్రీనివాస్ నీల రాజు నర్సింలు ఓం ప్రకాష్ కిరణ్ పబ్బ వేణు గరిపల్లి శ్రీధర్ భక్తులు పాల్గొన్నారు

## 5వేల అడ్మిషన్లు లక్ష్యం

జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం..



నాగిరెడ్డిపేట్,జూన్25(ప్రజాజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 5వేల మంది విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించడమే లక్ష్యమని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం తెలిపారు.బుధవారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కళాశాలలో రికార్డులు పరిశీలించి,కళాశాలలో అవసరమైన సదుపాయాలు,సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు ఇష్టంగా చదివి ఉన్నత ఫలితాలను సాధించాలని సూచించారు.అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 20,ప్రైవేట్ కళాశాలు 23 ఉన్నాయని కాగా ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో బోధన ఉంటుందని,ఫలితాలు కూడా ఎక్కువ శాతం ప్రభుత్వ కళాశాలలోనే సాధించామని తెలిపారు.ఇప్పటి వరకు ప్రభుత్వ కళాశాలో 2500 మంది విద్యార్థులను ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు కల్పించామని,లక్ష్యం 5వేల అడ్మిషన్లు ఉందని సాధ్యమైన మేరకు లక్ష్యాన్ని చేరుకుంటామని తెలిపారు.ప్రభుత్వ కళాశాలలో పూర్తిస్థాయిలో లెక్చరర్లు భర్తీ చేశామని,లెక్చరర్ల కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని,తద్వారా విద్యార్థుల సంఖ్య కూడా ఆశాజనకంగా ప్రభుత్వ కళాశాలలో చేరుతున్నారని స్పష్టంచేశారు.కాగా జిల్లాలో గత సంవత్సరంలో కొత్తగా ఐదు జూనియర్ కళాశాలలు నాగిరెడ్డిపేట,బీబీపేట,నిజాంసాగర్,బీర్కూర్ తో పాటు ఉర్దూ మీడియం కళాశాలను బిచ్కుందలో ప్రారంభించామని తెలిపారు.గత సంవత్సరంలో లెక్చరర్ల కొరత ఉండడంతో ఆశించిన మేరకు ఫలితాలు రాలేదన్నారు.ఈ విద్యాసంవత్సరంలో అన్ని ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్లు భర్తీ చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ నరేందర్,రాజశేఖర్ రెడ్డి,కళాశాల లెక్చరర్లు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.






## నూతన సంఘం ఎన్నిక

కామారెడ్డి ఫోటోగ్రఫీ జూన్ 25 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని క్రీడా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా ఆదివారం మైసమ్మ పండగ జరుపుటకు సంఘ సభ్యులు నిర్ణయించడం జరిగింది. నూతన పాలకవర్గానికి సన్నాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులుగా కంకణాల చంద్రం, సెక్రటరీ ఉపాధ్యక్షులు గా కనుకంటి హరీష్ చిన్న, సలహాదారులు సంఘ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.

## నేటి విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



రామారెడ్డి జూన్ 25 (ప్రజా జ్యోతి) కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశాన్ని గురువారం మాచారెడ్డి మండల కేంద్రంలో నిర్వహించనున్నందున కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశానికి ఏఐసీసీ ఇన్చార్జ్ స్వామినాథన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖల సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తోపాటు యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇలియాస్ పాల్గొంటారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజాపాలన, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాల పై కార్యకర్తల సాధక బాధకాలను పంచుకునే వేదికగా విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నందున, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని పేర్కొన్నారు.



## సంఘం లాభం రూ. 1,92,118లు

రాజంపేట జోన్ 25 (ప్రజా జ్యోతి) అభయ గ్రామ సంఘం సమావేశం కుమ్మరి లలిత అధ్యక్షతన గ్రామంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో బ్యాంకు లింకేజ్, శ్రీనిధి ఎంటర్ప్రైజెస్ల ప్రాధాన్యతపై చర్చించడమేగాక, గ్రామ సంఘం ఆర్థిక లావాదేవీలపై కూడా సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సంఘం ప్రస్తుతం రూ.1,92,118 లాభంలో కొనసాగుతున్నట్లు ప్రకటించారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని గ్రామ సంఘం పదాధికారులను సభలో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన గ్రామ సంఘం పదవులకు ఎన్నికలు నిర్వహించగా, కాత్రాల సిద్దవ అధ్యక్షురాలిగా, ఎర్ర రజిత కార్యదర్శిగా, మంగలి సర్వవ కోశాధికారిగా ఎన్నికయ్యారు. పదవుల్లోకి ఎన్నికైన నూతన పదాధికారులు మంచిగా పని చేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిసి సాయిలు, వీఓఏ ఇందిరా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ వితరణ

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి జూన్ 25 పిట్లం మండలంలోని చిన్న కొడపగల్ సెక్టార్ పరిధిలోని కారేగాం అంగన్వాడి కేంద్రానికి ఎర్ర లలిత-విజయ్ కుమార్ వారి కూతురు కృపానిధి పుట్టినరోజు సందర్భంగా సెంటరుకు సీలింగ్ ఫ్యాన్ అందించడం జరిగిందాని అంగన్వాడి టీచర్ అనురాధ తెలిపారు.వారి కుమారుడు విక్టర్ అంబేద్కర్ ను అంగన్వాడి సెంటర్లో పేరు నమోదు చేయడం జరిగింది అన్నారు.అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ సహకారం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం అంగన్వాడీ టీచర్ అనురాధ మాట్లాడుతూ...అంగన్వాడీ కేంద్రానికి ప్రభుత్వ సహకారంతో పాటు, దాతల సహకారం ఉండాలి అన్నారు. అంగన్వాడీ సెంటర్లకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఇంకా ఎవరు



అయిన దాతలు ముందుకు రావాలి అని కోరారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ దుర్గయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

# అధిక యూరియాతో అనర్థం

## నేల,నీరుకు ముప్పు...
## -పంటల దిగుబడిపై ప్రభావం
## -సేంద్రియ సాగు మేలంటున్న అధికారులు

**నాగిరెడ్డిపేట్ ,జూన్25(ప్రజాజ్యోతి): రసాయన ఎరువులు అధికంగా వాడితే నేల,నీరుకు ముప్పు అని అంతేకాకుండా దిగుబడి తగ్గి పెట్టుబడులు పెరుగుతాయని వ్యవసాయ శాఖాధికారులు సూచిస్తున్నారు.సాధారణంగా నేల స్వభావం, భూస్వారాన్ని బట్టి ఎరువులు వాడాలి. కానీ రైతులు ఒకే రకమైన ఎరువులు వినియోగిస్తున్నారు.వరి పంటకు సాధారణంగా ఎకరాకు రెండు బస్తాలు వాడాలి కానీ రైతులు ఏకంగా 7 నుంచి 8 బస్తాలు వాడుతున్నారు.దీని వల్ల అంతగా ప్రయోజనం ఉండదు.పోషకాలున్న కాంప్లెక్స్ ఎరువులు రెండు బస్తాలు వాడితే సరిపోతుందన్నారు.రైతులు లోతు దుక్కులు దున్నడం వల్ల కీటకాలు నశిస్తాయని ,పంటలు వేశాక అధిక యూరియా వాడకం వల్ల చీడపీడలు పెరిగి రైతులకు ఎక్కువ ఖర్చు వస్తుందని, యూరియా వాడకం తగ్గించాలంటున్నారు.అలాగే తొలకరిలో పచ్చిరొట్టె సాగు చేసి కలియ దున్నడం వల్ల పంటలో కార్బన్ శాతం పెరిగి భూమి ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.**

హరిత విప్లవం (1966-67) సమయలంలో ఎక్కువ దిగుబడిని ఇచ్చే వంగడాలను మన దేశంలో ప్రవశపెట్టినప్పుడు వాటి ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచుటకు యూరియా మరియు ఇతర రసాయనిక ఎరువులు రైతులకు పరిచయం చేయడం జరిగింది. ఆశించిన విధంగానే ఈ రసాయనిక ఎరువులు దేశంలో ఆహార ధాన్యాలు మరియు ఇతర పంటల దిగుబడులు పెంచుటకు దోహదపడ్డాయి. విస్తృతంగా ఉపయోగించే నత్రజని ఎరువులైన యూరియా, దీర్ఘకాలికంగా మరియు అధికంగా వాడటం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుంది, భవిష్యత్తులో దిగుబడి మరియు వ్యవసాయ స్థిరత్వాన్ని ప్రభావితం చేస్తుంది. మన్ కి బాత్ లో మన దేశ ప్రధాన మంత్రి రెట్టింపు యూరియా వాడకం వలన భూమాతకు మరియు నీటి వనరులకు ఎంతటి ముప్పు ఉందో తెలియజేశారన్నారు .దీర్ఘకాలిక యూరియా వాడకం వల్ల దాగి ఉన్న ప్రభావాలను అన్వేషిద్దాం.

### భూమి చౌడు నేలగా మారడం

విస్తృతంగా యూరియా వాడడం వలన భూమిలో లవణాలు పేరుకుపోయి చౌడు భూములుగా మారతాయి. ఈ చౌడు భూముల వలన పైరుకు సరిగ్గా నీరు, పోషకాలు అందక ఎదగదు. దీని వలన దిగుబడి లోపిస్తుంది.

### నేల స్వభావాన్ని మార్చేస్తుంది

అవసరానికి మించి రెట్టింపు యూరియా వాడకం వలన నేల ఉదజని మారుతుంది. ఇది ఆమ్ల సూచికని చేరినప్పుడు పైరుకు పోషకాలు అందవు మరియు పచ్చిరొట్టె ఎరువులు కలియదున్నినప్పుడు కుళ్ళిపోవడానికి కావలసిన సూక్ష్మజీవులు నశిస్తాయి.

### పోషకాల సమతుల్యత లోపిస్తుంది

యూరియా బస్వరం పొటాష్ 4:2:1 నిష్పత్తిలో పైరుకు అందుబాటులో ఉండాలి. కానీ అధిక యూరియా వాడడం వలన భూమిలో ఈ నిష్పత్తి 10.9:4.4:1 కు చేరింది. దీని వలన మొక్కకు పోషకాలు సమపాళ్లలో అందక పోషక లోపాలు ఏర్పడి మొక్క బలంగా ఎదగక దిగుబడి తగ్గుతుంది.

### సూక్ష్మ జీవాలపై చెడు ప్రభావం

సూక్ష్మ జీవులు సేంద్రియ ఎరువులను కుళ్లింప జేసి మొక్కకు పోషకాలు అందజేస్తాయి. అధిక రసాయనిక ఎరువుల వాడకంతో ఉదజని సూచిక మారుతుంది. ఈ మార్పు వల్ల వానపాములు మరియు సూక్ష్మ జీవులు నశిస్తాయి.

### నీరు, గాలి కాలుష్యం

వేసిన యూరియాలో మొక్క కేవలం 40-50% మాత్రమే వినియోగించుకుంటుంది. మిగితాది లీచింగ్ (నేలలోకి ఇంకిపోవడం) మరియు అమ్మోనియా వాయువుగా మారి గాలిలో కల్సుంది.

### చీడ పీడలు ఎక్కువవుతాయి

యూరియా అధికంగా వాడితే చీడ పీడల సమస్య ఎక్కువవుతుంది. మోగి పురుగు, రసం పీల్చు పురుగుల బెడద అధికమవుతుంది.

## అవగాహన కల్పిస్తున్నాం..

ఎరువులు వాడకంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. మోతాదుకు మించి ఎరువులు వాడడం. వల్ల కలిగే నష్టాన్ని తెలియజేస్తున్నాం. ఏ పంటకు ఏ సమయంలో ఎంత ఎరువు వాడాలి అనేది తెలిస్తే పంట దిగుబడిలో ప్రయోజనం కనిపిస్తుంది. ఆ దిశగా రైతులకు సూచనలు ఇస్తున్నాం. అంతే కాకుండా భూసార పరీక్షలపై అవగాహన కల్పిస్తున్నాం.కావున రైతులు రసాయనిక ఎరువులు మితంగా వాడుకుంటూ, సేంద్రియ ఎరువుల వాడకం పెంచుతూ సుస్థిర వ్యవసాయానికి నాంది పలకాలి.



**సాయికిరణ్, మండల వ్యవసాయ అధికారి,నాగిరెడ్డిపేట్**



నాడు



నేడు



**బాన్సువాడ పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా చినుకు పడితే చాలు ప్రధాన రహదారి అంతా జలమయం అయ్యేది ముఖ్యంగా వాహన చేతులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడేది నీటిలో మునిగి వాహనాలు మొరాయించేవి అయితే గత వారం రోజులుగా రాష్ట్ర అగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ ఇతర స్థానిక కాంగ్రెస్ నాయకులు కలిసి ఎక్కడెక్కడ ఇబ్బందులు ఉన్నాయో వాటిని గమనించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రధాన రహదారి పక్కన ఉన్న డ్రైనేజీ వ్యవస్థలను మరమ్మత్తులు చేశారు దీంతో ఒక్క వర్షం చుక్క కూడా రోడ్డుపై లేకుండా డ్రైనేజీలోకి వెళ్లిపోయింది దీంతో స్థానికులు వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.**

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 25 .